


# కరపత్రం

SINCE 2014


సోమవారం నవంబర్ 24 2025 | సంపుటి : 2 | సంచిక : 50 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## ఆప్షన్ కాదు..అవసరం..

## భద్రతా మండలిలో మార్పులు చేయాల్సిందే..ప్రధాని మోదీ

- ఐబిఎస్ఎ నుంచి స్పష్టమైన సందేశం కోరిన ప్రధాని
- ప్రపంచ పరిపాలనలో సంస్కరణలు తప్పనిసరి
- ఉగ్రవాదంపై ఐక్య పోరాటం అవసరం
- యూపీఐ–కోవిన్ నమూనాపై ఐబిఎస్ఎ డిజిటల్ మైత్రి ప్రతిపాదన
- 40 దేశాలకు ఐబిఎస్ఎ నిధి సహాయం
- కృత్రిమ మేధస్సు ప్రభావ సమ్మిట్‌కు ఐబిఎస్ఎ నేతలకు ఆహ్వానం
- పచ్చశక్తి, ఆరోగ్యం, ధాన్యాల్లో సహకారం పిలుపు
- లులా, రామఫోసా పాల్గొన్నారు

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిని సంస్కరించడం ఓ ఆప్షన్ కాదు.. అవసరం అన్నారు ప్రధాని మోదీ. ప్రపంచ పాలనా పరమైన నిర్మాణాలను సరిదిద్దేందుకు భారత్, బ్రెజిల్, దక్షిణాఫ్రికాలు ఓ స్పష్టమైన సంకేతాలు పంపాలని ప్రధాని మోదీ కోరారు.

IBSA శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్న మోదీ మాట్లాడుతూ.. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిని సంస్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ పాలన సమగ్రతకు బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాలు మద్దతువ్వాలని ప్రధాని కోరారు. ప్రస్తుత పరిస్థితులలో భారత్, బ్రెజిల్ , సౌతాఫ్రికా ఐక్యత, సహకారంతో పంపే మేసేజ్ చాలా కీలకం అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

యూపీఐ వంటి డిజిటల్స్ ప్రజా మౌలిక సదుపాయాలు, CoWIN వంటి ప్లాట్ ఫాంలు, సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్ వర్క్, టెక్నాలజీలో మహిళ చొరవ కోసం IBSA డిజిటల్ ఇన్నోవేషన్ అలయన్స్ ను ప్రతిపాదించారు ప్రధాని మోదీ.

మిగతాద్ది 2 లో

## సత్యసాయి ప్రేమతో మనుషులను గెలిచారు

పుట్టపర్తిలో సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొన్న సీఎం

"మానవ సేవే మాధవ సేవ"ను ఆచరణలో చూపించిన సాయిబాబా

- విద్య–వైద్యం–తాగునీటిలో సాయిబాబా చేసిన సేవలను రేవంత్ ప్రశంస
- 140 దేశాల్లో సత్యసాయిబాబా భక్తులు, సేవా కార్యక్రమాలు కొనసాగింపు
- ప్రేమతో ప్రపంచాన్ని గెలిచిన మహనీయుడు: సీఎం వ్యాఖ్య
- సాయిబాబా ఆలోచనలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి కావాలని పిలుపు
- ప్రభుత్వాలు కూడా చేయలేని పనులను సత్యసాయి ట్రస్టు చేసినదని ప్రశంస
- కేజీ నుంచి పీజీ వరకు పేదలకు ఉచిత విద్య అందించిన సేవలు గుర్తు
- లక్షలాది పేదలకు వైద్యం, పలు ప్రాంతాలకు తాగునీటి సదుపాయం



**పుట్టపర్తి:**
సత్యసాయి మనుషుల్లో దేవుడిగా శాశ్వత స్థానం ఏర్పరచుకున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్‌వ్యూ స్టేడియంలో నిర్వహించిన శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. "సత్యసాయి మానవ సేవే మాధవ సేవ అని బోధించడమే కాదు.. అమలు చేశారు. విద్య, వైద్యం, తాగునీటి సమస్యలను పరిష్కరించి చూపించారు. జీవితంలో ఒక లక్ష్యాన్ని చేరడానికి అవసరమైన ధైర్యాన్ని అందించారు. 140 దేశాల్లో సత్యసాయిబాబాకు భక్తులున్నారు. వారు ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్నారు.
సత్యసాయిబాబా శతజయంతి వేడుకల్లో పాల్గొనడం అరుదైన అవకాశం. ఆయన ప్రేమతో మనుషులను గెలిచారు.. సేవలతో దేవుడిగా అందరి హృదయాల్లో ముద్ర వేసుకున్నారు. ప్రేమ ద్వారా ఏదైనా సాధించవచ్చని సత్యసాయిబాబా నిరూపించారు. ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవడం ప్రతిఒక్కరి బాధ్యత. ప్రభుత్వాలు కూడా చేయలేని పనులను సత్యసాయి ట్రస్టు నెరవేర్చింది. కేజీ నుంచి పీజీ వరకు పేదలకు ఉచితంగా విద్య అందించారు. చివరి దశలో ఉన్న లక్షల మంది పేదలకు సరైన వైద్యం అందించారు. పాలమూరు వంటి వలస జిల్లాకు తాగునీటి సదుపాయం కల్పించారు. అనంతపురం జిల్లాతో పాటు తమిళనాడులోనూ తాగునీటి సమస్యను పరిష్కరించారు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.




## రేపోమాపో అరెస్ట్..

జైల్లో సిక్స్ ప్యాక్ ట్రై చేసుకో కేటీఆర్ : మంత్రి అడ్లూరి

- రూ. 5 లక్షల కోట్లు భూకుంభకోణం అబద్ధ ప్రచారం: అడ్లూరి విమర్శ
- బీఆర్ఎస్‌కు 'సోషల్ మీడియా యూనివర్సిటీ' ఉందని వ్యాఖ్య

2 లో

డైవర్షన్ పాలిటిక్స్ చేసే కేటీఆర్ రేపో మాపో అరెస్ట్ అవుతారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.కేటీఆర్ జైలుకు పోయి జిమ్ చేసి సిక్స్ ప్యాక్ ట్రై చేయాలని సూచించారు. జగిత్యాల జిల్లాలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన..



## ప్రముఖ రచయిత్రి తెన్నేటి సుధాదేవి కన్నుమూత

**హైదరాబాద్:**
వంశీ సంస్థల అధినేత వంశీ రామరాజు సతీమణి, ప్రముఖ రచయిత్రి తెన్నేటి సుధాదేవి రామరాజు (73) ఆదివారం సాయంత్రం నల్లకుంటలోని స్వగృహంలో కన్నుమూశారు. సుధాదేవి విలక్షణ రచయిత్రి. ఆమె కలం నుంచి జాలువారిన ఎన్నో కథలు, కవితలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. కేవలం రచయిత్రిగానే కాక వంశీ సంస్థకు అధ్యక్షురాలిగా బాధ్యలు నిర్వహిస్తూ.. సాహిత్య లోకానికి, సమాజానికి ఎనలేని సేవలందించారు.



## రైలు ఢీ కొని 90 గొర్రెలు మృతి


**కామారెడ్డి:**
కామారెడ్డి శివారులో రైలు ఢీ కొని 90 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. గొర్రెలు పట్టాలు దాటుతుండగా వేగంగా వచ్చిన రైలు వాటిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో గొర్రెల కాపరి సురేశ్ (40) వాగులో పడి గల్లంతయ్యాడు.

## నత్తనడకన టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం

- ప్రకటించిన గడువు దాటినా సేవలు స్టార్ట్ కాదు
- ఉపఎన్నికల్లో ప్రభుత్వం "గొప్పలు" మాత్రమే
- రెండు ఏళ్లుగా డెడ్‌లైన్ మార్పులు
- భూముల పైనే ఫోకస్, ఆస్పత్రులపై కాదు
- సనత్‌నగర్ - అల్వాల్- ఎల్బీనగర్ పనులు స్లో
- టిమ్స్ పూర్తి చేస్తే కేసీఆర్‌కు క్రెడిట్ వస్తుందని లేట్ చేస్తున్నారన్న ఆరోపణ





**హైదరాబాద్:**
టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం నత్తనడకన సాగుతోందని మాజీమంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. నెలరోజుల్లో సనత్‌నగర్ టిమ్స్‌లో వైద్య సేవలు ప్రారంభిస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, ఇప్పటికి నెల రోజులు దాటినా అక్కడ వైద్య సేవలు ప్రారంభం కాలేదన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం సందర్భంగా టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంపై ప్రభుత్వం గొప్పలు చెప్పిందని హరీశ్ రావు విమర్శించారు.




## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి : మంత్రి సీతక్క

## తెలంగాణ స్పీకర్‌కు ఎమ్మెల్యే దానం నాగేందర్ లేఖ



**హైదరాబాద్:**
తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ లేఖ రాశారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌కు సంబధించి తనకు ఇచ్చిన నోటీసుకు సమాధానం తెలిపేందుకు మరింత గడువు కావాలని కోరారు. ఇప్పటికే రెండు సార్లు దానం నాగేందర్‌కు స్పీకర్ నోటీసులు ఇచ్చారు.భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్‌లోకి చేరారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది శాసనసభ్యులకు స్పీకర్ గతంలో నోటీసులు జారీ చేయగా.. సమాధానం ఇచ్చిన 8 మందిపై విచారణ జరిగింది. దానం నాగేందర్, కడియం శ్రీహరి మాత్రం నోటీసులపై స్పందించేందుకు మరింత గడువు కావాలని కోరుతున్నారు.



## గుడ్ న్యూస్
## ప్రతీ గ్రామానికి వాటర్ ప్లాంట్

- తెల్ల కార్డుదారులకు ఇందిరమ్మ చీరలు పంపిణీ
- మహిళలకు వడ్డీ లేని రుణాలు
- పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు కేటాయింపు
- ప్రతి మండలంలో క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్
- ప్రభుత్వ డాక్టర్లు ఇంటికే మెడికల్ టెస్టులు
- ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు
- గౌరవెల్లి ప్రాజెక్ట్ త్వరలో పూర్తి

2 లో




## హ్యాకైన తెలంగాణ కేబినెట్ మంత్రుల వాట్సాప్ గ్రూప్స్?

**హైదరాబాద్:**
తెలంగాణలో వాట్సాప్ గ్రూప్స్ హ్యాకింగ్ కలకలం రేపుతోంది. భారతీయ స్టేట్ బ్యాంకు(ఎస్‌బీఐ), ఆధార్ అప్‌డేట్ పేరుతో పలువురు తెలంగాణ కేబినెట్ మంత్రులకు జర్నలిస్టుల వాట్సాప్ గ్రూపులను సైబర్ నేరస్తులు హ్యాక్ చేసినట్లు సమాచారం. ఎస్‌బీఐ, ఆధార్ అప్‌డేట్ పేరుతో హ్యాకర్లు APK ఫైల్స్‌ను పంపి, వాటిని ఓపెన్ చేసిన వెంటనే ఫోన్‌ను తమ నియంత్రణలోకి తీసుకుంటున్నారు.

## బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానానికి బాంబు బెదిరింపులు



**హైదరాబాద్:**
బహ్రెయిన్ నుంచి హైదరాబాద్ వస్తున్న విమానానికి ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు బాంబు బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. దీంతో ముంబయికి దారి మళ్లించారు. అక్కడ అధికారులు తనిఖీలు చేసి బాంబు లేదని తేల్చారు. ఈ విమానంలో 154 మంది ప్రయాణికులున్నారు.

## అమెరికా వీసా రాకపోవడంతో మనస్తాపం.. యువ వైద్యురాలి ఆత్మహత్య

2లో



## భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం.. బ్లాస్టింగ్‌కు ప్లాన్?



# హ్యాకైన తెలంగాణ కేబినెట్ మంత్రుల వాట్సాప్ గ్రూప్స్?

మొదటి పేజీ తరువాయి

తొలుత ఓ జర్నలిస్టుకు సంబంధించిన ఫోన్ హ్యాక్ అయినట్లు తెలుస్తోంది. అతని ఫోన్ నుంచి హ్యాకర్లు మీడియా సంబంధిత గ్రూపులను(మంత్రుల అధికారిక గ్రూపులు, సీఎంవో గ్రూప్, డిప్యూటీ సీఎం గ్రూప్‌లు) ప్రభావితం చేస్తున్నట్లు తెలిసింది. ఆయా గ్రూపుల్లో ఎస్‌బీఐ–ఆధారం లింకు పేరుతో ఏపీకే ఫైల్స్ ప్రత్యక్షమయ్యాయి. అయితే.. మంత్రు పీఆర్వోల ఫోన్లు, జర్నలిస్టుల ఫోన్లు హ్యాకయ్యాయంటూ తొలుత వార్తలు వెలువడ్డాయి. దీనిపై సీఎంవో గ్రూపు అడ్మిన్ స్పందిస్తూ.. "సీఎంవో గ్రూపు సేఫ్" అని సమాచారం అందజేశారు.

వాట్సాప్ గ్రూప్స్ హ్యాక్ అవుతున్నాయంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలతో తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. హ్యాకైన వాట్సాప్ గ్రూపులను హ్యాకర్లను సురక్షితంగా ఉంచారు.

వాట్సాప్ గ్రూప్‌ల హ్యాకింగ్‌పై సైబర్ క్రైమ్ నిపుణులు పలు సూచనలు జారీ చేశారు. ఏపీకే ఫైల్స్ వస్తే ఎట్టి పరిస్థితుల్లో ఓపెన్ చేయొద్దంటూ జర్నలిస్టుల్ని హెచ్చరిస్తున్నారు. 'ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయొద్దు, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయొద్దంటూ' అప్రమత్తం చేస్తున్నారు.

## గుడ్ న్యూస్ ప్రతీ గ్రామానికి వాటర్ ప్లాంట్

మొదటి పేజీ తరువాయి

తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తామని.. ఆడ బిడ్డలకు ఏ కష్టం రానివ్వమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడలో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ 'రాష్ట్రం లో మేం పవర్లోకి రాగానే అనేక కార్యక్రమాలు చేపట్టాం. మహిళా సంఘాలకు 10 ఏండ్లపాటు వడ్డీలేని రుణాలు, పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు ఇచ్చాం. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి బొ ట్టుపెట్టి మహిళా సంఘాల వాళ్లు చీరలు సారే ఇస్తున్నారు.

మహిళలు ఆర్థిక వృద్ధి సాధించిఉన్నత శిఖరాలకు ఎదగాలి. రాష్ట్రంలో ఎక్కడ మహిళా సంఘాల మీటింగ్ జరిగిన హుస్నాబాద్ స్టీల్ బ్యాంక్ ద్వారా ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా మారిందని చెప్పండి. త్వరలోనే ప్రతీ మండలానికి ఒక కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ సెంటర్ రాబోతుంది. డాక్టర్లే వచ్చి మెడికల్టెస్టులు చేస్తారు. ప్రభుత్వానికి ఆశీర్వాదం ఇవ్వండి మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు పోతాం. నాకు ఒక అక్క చెల్లె ఉన్నారు. మా ఆడ బిడ్డలతో సమానంగా మిమ్మల్ని చూసుకుంటా, ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తం. త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి ఈ ప్రాంతా న్ని సస్యశ్యామలం చేస్తం. మీకు అన్ని విధాలుగా అండగా ఉంటాం' అని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు

# రేపోమాపో అరెస్ట్..

మొదటి పేజీ తరువాయి

హరీష్ రావు, కేటీఆర్ చేసిన ఐదు లక్షల కోట్ల భూ స్కాం ఆరోపణలపై స్పందించారు. రూ.5 లక్షల కోట్ల కుంభకోణం అని బావాబామ్మర్దులు వాళ్ల సొంత మీడియాలో, సోషల్ మీడియాలో అబద్ధాలు ప్రచారం చేస్తుస్తున్నారని ఫైర్ అయ్యారు.

బీఆర్ఎస్ కు సోషల్ మీడియా యూనివర్సిటీ ఉందన్నారు అడ్లూరి. ఐదు లక్షల కోట్ల కుంభకోణంపై వాస్తవాలు ఉంటే ముందుకు వచ్చి మాట్లాడాలని.. అబద్ధాలు మాట్లాడితే ఎవ్వరు ఊరుకోరన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కొల్లగొట్టిన బీఆర్ఎస్ నాయకులు కనీసం ఉద్యోగులకు ఒకటో తారీకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి తీసుకువచ్చారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్ హౌజ్ కే పరిమితమయ్యారని... బావాబామ్మర్దులకు తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టాలని సూచించారు మంత్రి అడ్లూరి. ప్రజలు మార్పు కోరుకుని ఇందిరమ్మ రాజ్యం రావాలని 2023 జనరల్ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని చెప్పారు . జూబ్లీల్స్ లో విజయం తమదే అని గొప్పలు చెప్పిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు మధ్యలోనే కాడి ఎత్తివేసిందన్నారు. ఇటీవల జూబ్లీ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు వాళ్ళను చిత్తగా ఓడించారని అన్నారు. తమ ప్రభుత్వంలో ఉద్యోగస్తులకు ఒకటో తారీఖు నాడు జీతాలు ఇచ్చి అన్ని సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు అడ్లూరి.

## అమెరికా వీసా రాకపోవడంతో మనస్తాపం.. యువ వైద్యురాలి ఆత్మహత్య

మొదటి పేజీ తరువాయి

గుంటూరుకు చెందిన డాక్టర్ రోహిణి హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఏడాది నుంచి ఆమె అమెరికా వీసా కోసం ఎదురు చూస్తున్నారు. అక్కడి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో జే1 వీసా రాలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన డాక్టర్ రోహిణి హైదరాబాద్‌లోని నివాసంలో నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నారు. ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాలన్న ఆశయంతో కష్టపడి చదివిన రోహిణి మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆమె మృతదేహాన్ని గుంటూరుకు తరలించారు.

# భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం.. బ్లాస్టింగ్‌కు ప్లాన్?

మొదటి పేజీ తరువాయి

ఉత్తరాఖండ్‌లో భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు లభ్యం కావడం తీవ్ర కలకలం సృష్టించింది. 20 కిలోలకు పైగా బరువున్న జిలెటిన్ స్టిక్స్ ప్యాకెట్లు బయటపడటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎర్రకోట పేలుడు, ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయం సమీపంలో 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న తర్వాత తాజాగా ఇలా పేలుడు పదార్థాలు లభ్యంచడంతో దేశవ్యాప్తంగా భద్రతా సంస్థలు అలర్ట్ అయ్యాయి. దీనిపై దర్యాప్తు చేపట్టినట్టు అధికారులు చెబుతున్నారు.

వివరాల ప్రకారం.. ఉత్తరాఖండ్‌లోని అల్మోరా జిల్లా సుల్త్ ప్రాంతంలోని దబారా గ్రామంలో ఉన్న ఒక ప్రభుత్వ పాఠశాల సమీపంలో 161 శక్తివంతమైన పేలుడు పదార్థమైన జిలెటిన్ స్టిక్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పాఠశాల సమీపంలో పిల్లలు ఆడుకుంటుండగా సమీపంలోని పొదల్లో అనుమానాస్పద వస్తువును గుర్తించారు. దీంతో, స్కూల్ ప్రిన్సిపాల్.. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే పోలీసు బృందం ఘటనా స్థలానికి చేరుకుని అక్కడి వారిని అలర్ట్ చేసింది. బాంబు నిర్వీర్య బృందం, డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపట్టాయి. పరిసర ప్రాంతాల్లో గాలించాయి. పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకుని.. నమూనాలను సేకరించాయి. అనంతరం, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా అల్మోరా సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దేవేంద్ర పించా మీడియాతో మాట్లాడుతూ.. పేలుడు పదార్థాల స్వాధీనంపై దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. పుకార్లను నమ్మవద్దని ఆయన ప్రజలను కోరారు. దర్యాప్తు కొనసాగుతున్నప్పుడు ధృవీకరించబడిన సమాచారాన్ని వివరిస్తామని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉండగా.. జిలెటిన్ స్టిక్స్‌ను సాధారణంగా నిర్మాణాలు, మైనింగ్ పనుల్లో రాళ్లను పేల్చేందుకు జిలెటిన్ స్టిక్స్‌ను ఉపయోగిస్తారు. అయితే, ఇంత భారీ మొత్తంలో వీటిని గ్రామానికి ఎందుకు తీసుకొచ్చారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు అధికారి వివరించారు. ఈ ఘటనపై పోలీసులు గుర్తుతెలియని వ్యక్తులపై ఎక్స్‌ప్లోజివ్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ 1908, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద కేసు నమోదు చేశారు. లోతైన విచారణ కోసం నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఎస్‌పి వెల్లడించారు.

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి : మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని, వారి సంతోషం, ఆర్థిక అభివృద్ధే సంకల్పంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మంత్రి కలెక్టరేట్‌తోపాటు వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి మండలాల్లో జరిగిన కార్యక్రమాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు కలెక్టర్ దివాకర, అడిషనల్ కలెక్టర్ సంపత్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌రేగ కల్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేశారు. మొత్తం 42,171మంది



మహిళలకు ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. అనంతరం కల్యాణలక్ష్మి, షాదీముబాకర్ చెక్కులు అందించారు.


### జాతర పనులను యజ్ఞంలా పూర్తిచేయాలి..

మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను యజ్ఞంలా పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన జరిగేలా చొరవ తీసుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. శనివారం రాత్రి తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు. కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రాతో కలిసి ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

అనంతరం ఐటీడీఏ గెస్ట్ హౌస్ లో సమీక్ష నిర్వహించారు. జాతర నేపథ్యంలో మల్లంపల్లి, కటాక్షపూర్ హైవే మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మంగపేట బస్టాండ్ నిర్మాణ పనులు డిసెంబర్ 20లోగా పూర్తి చేయాలన్నారు. రాత్రింబవళ్లు పనులు జరుగుతుండటంపై సంతోషం వ్యక్తం చేశారు.

# శరవేగంగా పంచాయతీ ఎన్నికల దిశగా అడుగులు.. రిజర్వేషన్ల లెక్కలు తేలేనా..?

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా రంగం సిద్ధం చేస్తోంది. కేబినెట్ మీటింగ్ తర్వాత గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ కాబోతోంది. రిజర్వేషన్ల వివాదాన్ని అధిగమించేలా ప్రభుత్వం ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళ్లబోతోంది? అన్నదీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలకు వెళ్లేందుకు ఇప్పటికే గతంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో సర్కార్ నిర్ణయం తీసుకుంది. బీసీలకు లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడం సాధ్యం కాకపోవడంతో పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించుకుంది. ఇక లోకల్ బాడీ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ ఇచ్చింది. కానీ హైకోర్టు కొట్టివేయడంతో లోకల్ బాడీ ఎన్నికలకు బ్రేక్ పడింది. నామినేషన్ల ప్రక్రియ స్టార్ట్ అయినప్పటికీ కోర్టు తీర్పుతో రాష్ట్ర ఎన్నికల సంఘం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.




తర్వాత ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు దాదాపు 3 వేల కోట్లు వృథా కాకుండా పోవాలంటే లోకల్ బాడీ ఎన్నికలు జరపాల్సిన పరిస్థితి ఉందని గత మంత్రివర్గంలో స్పష్టం చేసింది. దీంతో ప్రభుత్వం గతంలో ఇచ్చిన రిజర్వేషన్లను సరి చేయాలని డెడికేటెడ్ కమిషన్‌కు సూచించింది. డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన ఆ రిపోర్టుపై కేబినెట్ పూర్తి స్థాయిలో కసరత్తు చేస్తోంది. ఇక మహిళలకు రిజర్వ్ చేసిన స్థానాలు త్వరలోనే ఖరారు కానున్నాయి. ఈ నెల 25 వ తేదీన జరగనున్న క్యాబినెట్ మీటింగ్ నాటికి పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫార్మాలిటీస్‌ను ప్రభుత్వం పూర్తి చేయనుంది. ఆ తర్వాత కేబినెట్ మీటింగ్ ముగిసిన తర్వాత ఈ నెల 26 లేదా 27న గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రిలీజ్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే విధంగా కసరత్తు జరుగుతోంది.

డిసెంబర్ మొదటి వారం నుంచి రెండవ వారం లోపల గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ మొత్తం ముగిసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు కారణంగా ఊపు మీదున్న కాంగ్రెస్.. సర్పంచ్ ఎన్నికల్లో అదే జోరును కొనసాగిస్తుందా ? రిజర్వేషన్ల అంశంపై విపక్షాల నుంచి విమర్శలు, అభ్యంతరాలను ఫలితాల ద్వారా అధిగమిస్తుందా ? అన్నది ఆసక్తికరంగా మారింది.

# తెలంగాణకు తొలి సైనిక్ స్కూల్.. రేపే సీఎం రేవంత్ చేతుల మీదగా భూమి పూజ!

తెలంగాణ రాష్ట్రానికి తొలి సైనిక్ స్కూల్ మంజూరు వచ్చేస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం అయిన వికారాబాద్ జిల్లాలో కొడంగల్ పరిధిలోని దుద్యాల మండలం హకీంపేటలోని ఎడ్యుకేషన్ హబ్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు కేంద్ర రక్షణ శాఖ పరిధిలోని సైనిక్ స్కూల్ సొసైటీ నిర్ణయం తీసుకుంది. నవంబర్ 21న నిపుణుల కమిటీ ఇక్కడ స్థలాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది. ఇందుకు సంబంధించి ఇంకా అధికారికంగా ప్రకటన వెలువడలేదు. అయితే విద్యాశాఖ వర్గాల సమాచారం మేరకు త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. నవంబర్ 24న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భూమిపూజ చేయనున్నారు. స్థలం, భవనాల నిర్మాణం, ఇతర నిర్వహణ ఖర్చులన్నీ రాష్ట్ర ప్రభుత్వం భరించవల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం ఇవన్నీ ఉంటేనే కేంద్ర ప్రభుత్వం పీపీపీ విధానంలో మంజూరు చేస్తుందని విద్యాశాఖ వర్గాలు




తెలిపారు. ఇప్పటికే దాదాపు 11 ఎకరాలకుపైగా స్థలం సైనిక్ స్కూల్ ఏర్పాటుకు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో ఏడు ప్రభుత్వ విద్యాసంస్థలను సైనిక్ స్కూళ్లుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ 2 నెలల క్రితం ప్రతిపాదనలు పంపింది. వీటిల్లో రంగారెడ్డి, హనుమకొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల నుంచి 3జిల్లా పరిషత్తు పాఠశాలలు ఉన్నాయి. ఇక వికారాబాద్, సంగారెడ్డి, మేడ్చల్, ములుగు జిల్లాల్లోని 4 జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. వికారాబాద్ జిల్లాలో కొత్తగా (గ్రీన్‌ఫీల్డ్) సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో.. ఆ జిల్లాలో రెసిడెన్షియల్ స్కూల్‌ను సైనిక్ స్కూల్‌గా మార్చే నిర్ణయం లేనట్లే. మిగిలిన ఆరు పాఠశాలల్లో ఎన్ని ఎంపికవుతాయన్నది ఇంకా తెలియరాలేదు.

కేంద్రం పరిధిలో పని చేస్తే సైనిక్ పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు ఉచిత విద్య అందించడం జరుగుతుంది. కేంద్రం రెండేళ్ల క్రితం పాత విధానాన్ని రద్దు చేసింది. దీని స్థానంలో పీపీపీ విధానాన్ని తీసుకువచ్చింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఏవైనా సైనిక్ స్కూల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం పీపీపీ విధానంలో 102 పాఠశాలలు ఉన్నాయి. ప్రైవేటు పాఠశాలకు ఫీజులో సగం కేంద్రం చెల్లిస్తుంది. గతంలో కేవలం రెసిడెన్షియల్ విధానం మాత్రమే ఉండేది. ప్రస్తుతం డే స్కాలర్ విధానంలోనూ సైనిక్ స్కూళ్లను నడిపేందుకు అనుమతి ఇచ్చింది. సైనిక్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందాలంటే అఖిల భారత సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష రాయవల్సి ఉంటుంది. ఈ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తుంది. ఇందులో కనబరచిన ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయిస్తారు.

## కొండెక్కిన చికెన్ ధరలు.. ఈ రోజు కిలో ఎంత ఉందో తెలుసా?




నవంబర్ 20తో కార్తీకమాసం పూర్తయిన నేపథ్యంలో చికెన్, కోడిగుడ్ల ధరలు ఒక్కసారిగా కొండెక్కాయి. కార్తీక మాసం పూర్తయ్యాక వచ్చిన తొలి ఆదివారం కావడంతో ఈ రోజు చికెన్ షాపుల ముందు మాంసం ప్రియులు బారులు తీరి కనిపించారు. దీంతో షాపుల్లో అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. డిమాండ్ పెరగడంతో ధరలు అమాంతం పెరిగిపోయాయ్. గత మూడు వారాలుగా చికెన్ ధరలు స్థిరంగా కొనసాగాయి. కానీ ఈ రోజు కిలో చికెన్ (స్కిన్ లేకుండా) దాదాపు రూ. 230 పలుకుతుంది. ఐతే ఆన్ లైన్ రేట్ రూ.220, పేపర్ ధర రూ. 207గా ఉంది. ఈ నెలాఖరుకు కిలో చికెన్ రూ.280 వరకూ పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. హైదరాబాద్ మార్కెట్‌లో స్కిన్‌లెస్ చికెన్ కేజీ రూ.230 నుంచి రూ.250 మధ్య పలుకుతుంది. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు ప్రాంతాల్లో రూ.225 నుంచి రూ.250 మధ్యలో లభిస్తోంది. మొత్తం మీద తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరుకున్నాయి. ఇక మటన్ ధరలు ఎప్పటి మాదిరిగానే ఆకాశమే హద్దుగా దూసుకుపోతున్నాయి. ప్రస్తుతం మటన్ కిలో ధర రూ.800 నుంచి రూ.900 వరకు ఉంది. ఇక కోడి గుడ్డు విషయానికొస్తే ఒక్కొక్కటి ధర రూ. 7.50 నుంచి రూ.8 వరకు పలుకుతుంది. కూరగాయల ధరలు అధికంగా ఉన్నప్పుడు కోడిగుడ్లతో సరిపెట్టుకునే మిడిల్ క్లాస్ ఫ్యామిలీలకు ఇవి కూడా ఇప్పుడు భారం మారాయి. వచ్చే రెండు, మూడు వారాల్లో డజను గుడ్లు సెంచరీ కొట్టే అవకాశం కూడా ఉంది. ప్రతీ ఏడాదిలాగే కార్తీక మాసం ముగిసి నవంబర్ 21 నుంచి మార్గశిర మాసం మొదలుకావడంతో కోడి గుడ్డు, చికెన్ ధరలు పెరుగుతున్నాయి.

## నత్తనడకన టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం

మొదటి పేజీ తరువాయి

రెండేళ్లుగా టిమ్స్ ఆస్పత్రులను ప్రారంభించే డేట్లు, డెడ్ లైన్లు సర్కారు మారుస్తోందని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూములను తెగనమ్మడంపై ఉన్న శ్రద్ధ .. ప్రజలకు వైద్య సేవలు అందించే ఆసుపత్రుల మీద లేదన్నారు. సనత్ నగర్, అల్వాల్, ఎల్బీ నగర్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పనులు చాలా నెమ్మదిగా సాగుతున్నాయని మండిపడ్డారు. టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణం పూర్తయితే.. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి ఆస్పత్రి పనులను పూర్తిచేయటం లేదని విమర్శించారు.

# ఆప్షన్ కాదు..అవసరం..

మొదటి పేజీ తరువాయి

విద్య, ఆరోగ్యం, సౌరశక్తి వంటి రంగాలల్లో దాదాపు 40 దేశాల్లో ప్రాజెక్టులకు %IBSA% ఫండ్ సపోర్ట్ గా ఉందన్నారు ప్రధాని మోదీ. IBSA ను మూడు ఖండాలు, మూడు ప్రజాస్వామ్య దేశాలు, ప్రధాన ఆర్థిక వ్యవస్థలను అనుసంధానించే వేదికగా అభివర్ణించారు మోదీ. వచ్చే ఏడాది భారత్ లో జరిగే AI ఇంపాక్ట్ సమ్మిట్‌కు IBSA నేతలను ఆహ్వానించారు.

చిరు ధాన్యాలు, ప్రకృతి వ్యవసాయం, గ్రీన్ ఎనర్జీ, విపత్తు స్థితిస్థాపకత, సాంప్రదాయ వైద్యం ,ఆరోగ్య భద్రతలో సహకారానికి IBSA దేశాలు ఒకదానికొకటి అభివృద్ధి మార్గాలను పూర్తి చేసుకోగలవని ,స్థిరమైన వృద్ధికి మోడల్స్ ను అందించగవలని అన్నారు. ఈ సమ్మిట్ లో బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డసిల్వా, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా పాల్గొన్నారు.

## మేడిపల్లి వద్ద తప్పిన బస్సు ప్రమాదం




**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**
మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వరంగల్ హైవేపై పిల్లర్ నెంబర్ 102 వద్ద యాదాద్రి నుండి హైదరాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పిల్లర్‌ను ఢీకొనబోయింది. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే బస్సును ఆపడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో ప్రయాణికులు నిండుగా ఉన్నారు. ప్రయాణికుల కథనం ప్రకారం, డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణమని, ఇది ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటమాడటమేనని వారు ఆరోపించారు. ఇటీవల కాలంలో బస్సు ప్రమాదాలు పెరుగుతున్నాయని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థినుల వనభోజనం



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
మెట్పల్లిలోని షెడ్యూల్డ్ కులాల బాలికల వసతి గృహ విద్యార్థినులకు ఆదివారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ ఆదేశాల మేరకు వసతి గృహ సంక్షేమ అధికారిణి శ్రీలత ఆధ్వర్యంలో పట్టణ శివారు పార్క్ లో వన భోజనం ఏర్పాటు చేశారు. విద్యార్థినులు మ్యూజిక్ చైర్ వంటి ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సామూహికంగా భోజనాలు చేశారు.

## భారత రాజ్యాంగ దినోత్సవం
## యువతకు అవగాహన అవసరం



**గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి**
భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్టుపల్లిలోని అంబేద్కర్ పార్కులో సుఖీభవ ఆర్గనైజేషన్ రూపొందించిన వాల్ పోస్టర్‌ను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బొక్కెనపల్లి కావ్య నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, ప్రతి పౌరుడు రాజ్యాంగం, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి రెవెన్యూ డివిజన్ సాధన సమితి నాయకులు, గురుకులాల కమిటీ సెక్రటరీ జనరల్, బీజేపీ నాయకులు, న్యాయ, ప్రచార బాధ్యులు పాల్గొన్నారు.

## రాగి హర్షవర్ధన్ కు కరాటే బ్లాక్ బెల్ట్




**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి**
ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన రాగి హర్షవర్ధన్, జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో డి.ఎస్.పి కార్యాలయంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో డీఎస్పీ రాములు, కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ సమక్షంలో హర్షవర్ధన్ ను ప్రశంసా పత్రాలు, పథకాలు అందజేసి సత్కరించారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇచ్చిన మాస్టర్ ప్రవీణ్ కుమార్ ను కూడా డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కరాటే శిక్షకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన సబ్ జూనియర్స్ చెస్ ఛాంపియన్షిప్ పోటీలు.

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23**
కరీంనగర్ భగత్ నగర్ లోని విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ చెస్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా ముగిశాయి అని జిల్లా చదరంగ సమాఖ్య బాధ్యులు అంత గిరి రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా చదరంగ సమాఖ్య వ్యవస్థాపకులు కేవీ ఆనంద్ , రాచకొండ సత్యనారాయణ, మంచిర్యాల్ చెస్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ ఆకుల రవీందర్, భరోసా స్వచ్ఛంద సంస్థ నాగరాజు, శ్రీ చైతన్య ఫార్మసీ సంస్థల ప్రిన్సిపల్ రామ్ నరసింహారెడ్డి , కనకయ్య హాజరై గెలుపొందిన క్రీడా చిన్నారులకు ట్రోఫీలుఅందజేశారు .కార్యక్రమంలో భాగంగా కె.వి



ఆనంద్ ని శాలువాతో సత్కరించారు .అనంతరం మాట్లాడుతూ చెస్ క్రీడా మేధో సంబంధమైన క్రీడా అని తెలిపారు.కరీంనగర్ జిల్లాలో చెస్ క్రీడలో క్రీడా చిన్నారులు ముందుండాలని ఆకాంక్షించారు. పోటీలను నిర్వహించిన నిర్వాహకుల్ని అభినందించారు.
టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ



పోటీలకు వివిధ జిల్లాల నుండి మొత్తంగా సుమారు 50 మంది క్రీడా చిన్నారులు పాల్గొన్నారు అని తెలిపారు. స్విస్ లీగ్ పద్ధతిలో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అండర్ 15, 13, 11,9,7 కేటగిరీల కు పోటీలు నిర్వహించారు .ఈ టోర్నమెంట్ కి చీఫ్ ఆర్బిటర్గా కొప్పర్తి శివయ్య వ్యవహరించారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.. ఉచిత మందుల పంపిణీ

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ నవంబరు 23**
నెఫ్రాన్ కిడ్నీ సెంటర్ హనుమకొండ ఆధ్వర్యంలో హుజరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత (ప్రాథమిక) పాఠశాలల ఆవరణంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. హనుమకొండ లోని నెఫ్రాన్ కిడ్నీ సెంటర్, నిర్మల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో యూరాలజిస్ట్, గోల్డ్ మెడల్ గ్రహీత డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ సమక్షంలో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరానికి పలు రకాల వైద్య నిపుణులు హాజరై అక్కడికి వచ్చిన ప్రజలను ఆరోగ్యశ్రీలో భాగంగా అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నిర్మల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కిడ్నీ ప్రోస్టేట్, మరియు అన్ని రకముల కిడ్నీ సంబంధ, మూత్ర సంబంధించిన అన్ని రకాల పరీక్షలను నిర్వహించారు. ప్రజలు మారుతున్న కాలానుగుణంగా ఆహార అలవాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నపాటి నిర్లక్ష్యంతోనే జబ్బుల బారిన



పడుతున్నారని యూరాలజిస్ట్ గోల్డ్ మెడలిస్ట్ డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ పేర్కొన్నారు. ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అలాంటి అవకాశాన్ని నిర్లక్ష్యం చేయరాదన్నారు. హుజరాబాద్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి చక్కని స్పందన లభించిందని వందకు పైగా మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారని ఆయన తెలిపారు.



ఎవరికైనా మూత్రపిండాలకు సంబంధించిన సమస్య ఉన్న ఎలాంటి జబ్బు ఉన్న తమ నెఫ్రాన్ కిడ్నీ సెంటర్ ను, నిర్మల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను సందర్శించి ఆరోగ్యశ్రీలో ఉచిత వైద్యం పొందవచ్చునని డాక్టర్ రాఘవేంద్ర ప్రదీప్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఆసుపత్రుల వైద్యులు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# తాలెల్మ లో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**-యువ సేన యూత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో**
**-గడి కాడి యాదగిరి యువ సేన యూత్ అధ్యక్షులు**

**కరపత్రం ప్రతినిధి అందోలు**
అందోలు మండలంలోని తాలెల్మ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దూదేకుల ఉమర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు పదిహేను రోజుల క్రితం మృతి చెందాడు ఈ సందర్భంగా గ్రామ యువసేన యూత్ అధ్యక్షులు గడి కాడి యాదగిరి మాట్లాడుతూ ఉమర్ గత కొంత కాలంగా జోగిపేట పట్టనంలో తోపుడు బండి పై పళ్ల వ్యాపారం చేస్తూ మరో పక్క ఇతర పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారని ఆయన చెప్పుకొచ్చారు ఉమర్



అకాల మరణం తెలుసుకున్న యువ సేన యూత్ సభ్యులు ఆ పేద కుటుంబానికి వారికి సాధ్యమైనంత ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకొని ఉమర్ కుటుంబానికి 5000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శాబది రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ బోడోల్ల శంకర్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ముస్తఫా, సెక్రటరీ మహమ్మద్ దస్తగీర్, ట్రెజరరీ బోడోల్ల దత్తు, సింగూరి మధు, యూత్ సభ్యులు నామ రాజశేఖర్, నిర్మల కిరణ్, కవ్వంపల్లి బక్కప్ప, మంగలి విశ్వనాథం, మంగలి శంకర్, గౌరీల మల్లేశం, వీరేశం శివచందర్ మల్లేశం మహేష్, మల్లేశం, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సత్యసాయి 100వ శతజయంతి ఉత్సవాలు..






**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 23**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు మేనేజర్ జి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ రాజిరెడ్డి మాట్లాడుతూ తల్లిపై ప్రేమ, మాతృభూమిపై ప్రేమ ఉంటే.. ఆ వ్యక్తి సేవలు విశ్వవ్యాప్తం అవుతాయని అనడానికి సత్యసాయి సేవలే నిదర్శనమని, ఆయన చేసిన సేవలను రాజిరెడ్డి కొనియాడారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అకౌంటు ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శానిటరీ ఇనస్పెక్టర్ సదానందం, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**– వధూవరులను ఆశీర్వదించిన ఆది శ్రీనివాస్**

**కరపత్రం ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని అయ్యోరుపల్లె గ్రామానికి చెందిన వంగ మల్లేశం పద్మ దంపతుల కుమార్తె రేణుక హరీష్ ల వివాహం పట్టణంలోని రిషిక గార్డెన్ లో ఆదివారం జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ వివాహ వేడుకల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, అయ్యోరు పల్లె మాజీ సర్పంచ్ వంగళ రాజమల్లయ్య, మాజీ కౌన్సిలర్ వంగళ శ్రీనివాస్, తోట ఆగయ్య, హార్దిక్, షహబాజ్ ఖాన్, షోయెబ్ ఖాన్,సోహెల్ ఖాన్, కూరగాయల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అంజన్ కుమార్ కు క్రీడా సంఘాల అభినందన.



కరపత్రం ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 23
కరీంనగర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన జాతీయ హ్యాండ్ బాల్ క్రీడాకారులు వి .అంజన్ కుమార్ ను క్రీడా సంఘాల ప్రతినిధులు ఆదివారం అభినందించారు. ఈ మేరకు కరీంనగర్ లో తెలంగాణ యోగ అసోసియేషన్ ఇన్చార్జి ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి సిద్ధారెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సిహెచ్ సంపత్ రావు, కార్యదర్శి బి. మల్లేశం గౌడ్ ,వెంకటరమణ ,గంపల శ్రీనివాస్ తదితరులు అంజన్ కుమార్ కు పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. అంజన్ కుమార్ హ్యాండ్బాల్ క్రీడలో సబ్ జూనియర్ , జూనియర్ వివిధ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో పాల్గొని 1988లో మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధిలో క్రీడాకారుల సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ప్రత్యేకించి నగరంలో క్రీడల అభివృద్ధికై కృషి చేయనున్నట్లు చెప్పారు.

## రెండవసారి జిల్లా అధ్యక్షుడిగా మక్కాన్ సింగ్ ఎన్నిక పట్ల సంబరాలు



కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 23:
జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రెండవసారి ఎన్నికైనందుకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సామాన్య కార్యకర్త నుండి యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ లో క్రియాశీలక పాత్ర పోషించి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి శిష్యునిగా షాప్ చైర్మన్ గా పనిచేసి అందరి మన్ననలు పొందడం జరిగింది. తర్వాత 2023 సాధారణ ఎన్నికల్లో భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొంది అధిష్టానం తన సేవలను గుర్తించి జిల్లా అధ్యక్షునిగా రెండవసారి ఏఐసీసీ అవకాశం కల్పించారు. అధ్యక్ష పదవికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలువ లింగస్వామి, మహంకాళి స్వామి, రవికుమార్, దీటి బాలరాజు, ముస్తఫా, గట్ల రమేష్, కొప్పుల శంకర్, చుక్కల శ్రీనివాస్, నాయిని ఓదెలు యాదవ్, ఆడెపు రవి, బుచ్చిరెడ్డి, దూళికట్ట సతీష్, గడ్డం శ్రీనివాస్, సన్నీ, పంజా శ్రీనివాస్, ఫజల్, దశరథం, బూర్ల శ్రీనివాస్, వంశీ, కుంటసది, నాగభూషణం గౌడ్, గుమ్మడి రవితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాలెల్మ లో నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

-యువ సేన యూత్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో
-గడి కాడి యాదగిరి యువ సేన యూత్ అధ్యక్షులు



కరపత్రం ప్రతినిధి అందోలు
అందోలు మండలంలోని తాలెల్మ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దూదేకుల ఉమర్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు పదిహేను రోజుల క్రితం మృతి చెందాడు ఈ సందర్భంగా గ్రామ యువసేన యూత్ అధ్యక్షులు గడి కాడి యాదగిరి మాట్లాడుతూ ఉమర్ గత కొంత కాలంగా జోగిపేట పట్టనంలొ తోపుడు బండి పై పళ్ల వ్యాపారం చేస్తూ మరో పక్క ఇతర పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవారని ఆయన చెప్పుకొచ్చారు ఉమర్ అకాల మరణం తెలుసుకున్న యువ సేన యూత్ సభ్యులు ఆ పేద కుటుంబానికి వారికి సాద్యమైనంత ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించుకొని ఉమర్ కుటుంబానికి (5000)ఐదు వేల రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శాబది రవి వర్కింగ్ ప్రెసిడెంట్ బోడోల్ల శంకర్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ముస్తఫా సెక్రటరీ మహమ్మద్ దస్తగీర్ ట్రెజరరీ బోడోల్ల దత్తు సింగూరి మధు యూత్ సభ్యులు నామ రాజశేఖర్ నిర్మల కిరణ్ కవ్వంపల్లి బక్కప్ప మంగళ విశ్వనాథం మంగలి శంకర్ గౌరీల మల్లేశం వీరేశం శివచందర్ మల్లేశం మహేష్ మల్లేశం వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## బైకు దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

కరపత్రం ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 23:



రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మార్కండేయకాలనీలో ఈ నెల 17న అర్ధరాత్రి జరిగిన బైకు దొంగతనం కేసులో సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై కే.రమేష్, క్రైమ్ పార్టీ సిబ్బంది కేసును చేదించి ఆదివారం అమర్వాది మందమర్రికి చెందిన నిందితుడు చెరుకుల సాయిచరణ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిందితుడి నుండి దొంగిలించబడిన రాయల్ ఎన్ఫీల్డ్ బండిని రికవరీ చేశారు.

# ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తే సహించేది లేదు..ప్రణవ్..

కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 23
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామ శివారులో - గల మానేరు వాగు చెక్ డ్యామ్ కూల్చడంపై విచారణ కొనసాగుతుంది,బాధ్యులపై కఠిన చర్యలు..

**- మరమ్మత్తుల కోసం నిధులు కేటాయిస్తాం..**
**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ప్రణవ్.**





జమ్మికుంట మండల పరిధిలోని శంభునిపల్లి-గుంపుల పరిమిల సొసైటీ చెక్ డ్యాం నష్టం వాటిల్లడం బాధాకరమని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున శంభునిపల్లి పరిధిలోని చెక్ డ్యాంను ఆయన స్వయంగా వెళ్ళి పరిశీలించి,స్థానిక రైతులతో మాట్లాడారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు ఉపయోగంగా ఉండే చెక్ డ్యాం నిర్మాణం ఇలా నష్టం వాటిల్లడం పట్ల పూర్తి స్థాయి నివేదిక రాగానే బాధ్యులు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,దాంట్లో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ విషయంపై ఇప్పటికే అధికారులతో మాట్లాడానని,రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళామని వారు సానుకూలంగా స్పందించారని తక్షణమే మరమ్మతుల కోసం నిధులు కేటాయిస్తా అని తెలపడం జరిగిందని,ఈ విషయమై పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుతో మాట్లాడమని,ఆయన కూడా సంఘటన స్థలాన్ని పరిశీలిస్తారని అన్నారు.ఇరిగేషన్ శాఖ అధికారులు, బాంబ్ స్క్వాడ్,పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించారని,రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మానేరు చెక్ డ్యామ్ నాసిరకం కాంట్రాక్టు పనులతో కూలిందా..?

- ఇసుక మాఫియా కుట్ర చేసిందా....?విచారణ జరిపి నిగ్గు తేల్చాలి....?
- శంభనపల్లి చెక్ డాం కూల్చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టాలి..
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...





కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 23
జమ్మికుంట మండలంలోని గుంపుల- శంభనపల్లి వాగుపై నిర్మించిన మానేరు చెక్ డ్యామ్ కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా..? ఇసుక మాఫియా తమ వ్యాపారానికి అడ్డుగా చెక్ డ్యాం ఉందని కూల్చి వేసిందా ..? అనే విషయంపై నిజా లను నిగ్గు తేల్చాలని , ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకొని , అట్టి వారిపై పిడి యాక్ట్ పెట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. - శంభనపల్లి - గుంపుల చెక్ డ్యామ్ ను గుర్తుతెలియని దుండగులు కూల్చిన నేపథ్యంలో గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి చెక్ డ్యాం ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంభనపల్లి - గుంపుల వాగుపై నిర్మించిన చెక్ డ్యాం ప్రారంభానికి ముందే కూల్చివేయడంతో ఆయకట్టు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. అసలు చెక్ డ్యాం కాంట్రాక్టర్ నాసిరకం పనుల వల్ల కూలిందా , లేకపోతే సంఘవిద్రోహులు కూల్చి వేశారా అనే విషయంపై సమగ్ర విచారణ , దర్యాప్తు చేపట్టాలన్నారు. కాంట్రాక్టర్ తప్పిదం వల్ల చెక్ డ్యామ్ కూలితే ఆ కాంట్రాక్టర్ను బ్లాక్ లిస్టులో పెట్టి , ఆయనపై పీడీ యాక్ట్ కింద కేసు డిమాండ్ చేశారు. ప్రధానంగా ఇసుక కోసం చెక్ డ్యాం బ్లాస్ట్ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నందున ఇక్కడి ప్రాంతంలోని ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చెక్ డ్యాం కూల్చివేతతో ఇక్కడి ప్రాంతంలోని అనేక గ్రామాల వ్యవసాయం , పంటల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. చెక్ డ్యాం కూల్చివేతతో ఆయా ప్రాంతాలలో వేల ఎకరాలకు అవసరమైన సాగునీటిసరఫరా నిలిచిపోయిందని తెలిపారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన మానేరు చెక్ డ్యాం ను కూల్చాల్సిన అవసరం ఎవరికుంది..? కూల్చాలనే ఆలోచన ఎందుకు వచ్చింది..? ఎవరికి ఈ ధైర్యం ఉంది ..? అనే అంశాలపై లోతుగా విచారణ జరపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఘటనపై నీటిపారుదల శాఖ, రెవెన్యూ, పోలీసు అధికారులు తక్షణం రంగంలోకి దిగి సమగ్ర దర్యాప్తు, విచారణ జరిపి దుండగులపై కఠిన చర్యలు చేపట్టి చెక్ డ్యామ్ ను పునర్నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో బిజెపి బిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, కొలకాని కొలకాని రాజు ,బత్తిని నరేష్, తూర్పాటి రాజు, రాముడి ఆదిరెడ్డి, రావుల సంపత్, మేడిపల్లి సంపత్, సమ్మిండ్ల విజేందర్, బచ్చు శివకుమార్, కొండల్ రెడ్డి, పొనగంటి రవికుమార్, రమణాకర్ రెడ్డి, సమ్మయ్య, హరీష్, సత్తయ్య, తిరుపతి, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్, విజయ్, ప్రభాకర్, పూర్ణ, తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ జమ్మికుంటలో "సప్తశక్తి సంగం" ( మాతృ సమ్మేళనం )




కరపత్రం ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 23
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో నడపబడుతున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ జమ్మికుంటలో " సప్తశక్తి సంగం " ( మాతృ సమ్మేళనం ) జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రాంతా కార్యదర్శి అనఘా వేంకటలక్ష్మి పాల్గొని భారతదేశ ఉన్నతిలో మహిళల పాత్ర గురించి




వివరించారు పిల్లలను సంస్కారవంతులుగా తీర్చి దిద్దుటలో తల్లుల పాత్ర ప్రధానము అన్నారు. మరియొక వక్త అలివేలు మంగ కుటుంబ ప్రబోదన్ మరియు పర్యావరణ అంశాలుగురించి వివరిస్తూ ఉమ్మడి కుటుంబాలన్నీ విచ్చిన్నమై పోతున్నాయి, కుటుంబం లో బంధాలు బంధుత్వాలు కనుమరుగైపోతున్నాయి కావున కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాలసి ఉన్నది. ప్రపంచానికి భారత్ దేశాన్ని తలమానికగా నిలిపేందుకు మార్గం మన కుటుంబ వ్యవస్థ. అలాగే పర్యావరణం పట్ల మనకు స్పృహ అవసరము పర్యావరణ పరిరక్షణలో కుటుంబము ఆ కుటుంబాన్ని నడిపిస్తున్న మహిళల పాత్ర ఎంతగానో ఉంటుంది కాబట్టి మన పర్యావరణాన్ని మనము పరిరక్షించుకోవాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో మహిళలు 120 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాతాజీలు ప్రబంధకారిణి సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించటమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
-జిల్లాలో డ్వాక్రా మహిళలకు రూ. 590 కోట్ల రుణాల పంపిణీ.
-రూ. 32 కోట్ల వడ్డీ రాయితీ పంపిణీ.
-18 సంవత్సరాల పైబడిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ
-మంత్రికి బతుకమ్మలతో స్వాగతం పలికిన మహిళలు







కరపత్రం ప్రతినిధి సంగారెడ్డి
మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఆదివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్యఅతిథిగా హాజరు కాగా వారికి బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1990లో మొదలైన మహిళా సంఘాల గ్రూపులు కాలక్రమంలో 2004, 2014 మధ్య కాలంలో ఉన్న ప్రభుత్వాలు పావల వడ్డీ రుణాలు అందించిందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత తిరిగి వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం డ్వాక్రా మహిళలను ఆర్థికంగా ఎదిగేలా చేయడం కోసం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళల అభివృద్ధి కోసం అనేక రకాల కార్యక్రమాలను చేపట్టిందన్నారు. మహిళలకు పావలా వడ్డీకి రుణాలు అందజేయడం మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయడం, పెట్రోల్ పంపులు మంజూరు చేయడం, షాపింగ్ కాంప్లెక్స్ లో షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించడం, మహిళలకు స్వయం ఉపాధి పథకాలు ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం ఇలాంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు. ముఖ్యంగా మహిళలకు విద్య అవకాశాలను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు చదువుకుంటే వారి కుటుంబం బాగుపడుతుందని కుటుంబాలు బాగుపడతే గ్రామాలు బాగుపడతాయని మంత్రి అన్నారు. తెల్ల రేషన్ కార్డులో పేరు నమోదై ఉండి పార్టీలతో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు పైబడిన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. టి జి ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ మహిళలను అన్ని రకాలుగా ప్రజా ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె సూచించారు.

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా కలిగిన ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయీమ్,
జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ అంజయ్య, సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ సూర్యారావు, జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షులు పరిష , సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.